ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.04.2024 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నిన్న లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ లో 63.5 శాతం ఓటింగ్ నమోదైంది.
2. ఈ ఎన్నికలు మన దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన ఎన్నికలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. ప్రధానమంత్రి నరేంద్ర మో ది గత దశాబ్దంలో దేశంలో మార్పు తీసుకువచ్చారని , కొత్త అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు.
4. గత రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఐపీఎల్ క్రికెట్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై పంజాబ్ కింగ్స్ జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## NEW EC - LOK SABHA POLL

నిన్న లోక్‌సభ ఎన్నికల రెండో విడత పోలింగ్ లో 63.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ దశలో 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పోలింగ్ మొత్తం మీద ప్రశాంతంగా ముగిసింది. 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలో ఇరవై స్థానాలు, కర్ణాటకలో 14 స్థానాలు, రాజస్థాన్‌లో 13, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ఎనిమిది చొప్పున, మధ్యప్రదేశ్‌లో ఆరు, అస్సాం, బీహార్‌లో ఐదు చొప్పున, పశ్చిమ బెంగాల్‌లో మూడు స్థానాలకు ఛత్తీస్‌గఢ్ , మణిపూర్, త్రిపుర, జమ్మూకశ్మీర్‌లో ఒక్కో సీటు కు పోలింగ్ జరిగింది. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి రెండో దశలో జరగాల్సిన పోలింగ్ బీఎస్పీ అభ్యర్థి మృతి కారణంగా మూడో దశలో జరగనుంది. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని , ఓటర్లు నిర్భయంగా , ఓటు వేసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించామని ఎన్నికల సంఘం తెలిపింది. లక్షకు పైగా పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్

జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లోని 102 గ్రామాలకు తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగినట్లు కమిషన్ తెలిపింది. ముఖ్యంగా గిరిజన ఓటర్లు, వృద్ధులు, యువకులు, మొదటిసారి ఓటర్లు , మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఓటు వేసేందుకు ప్రత్యేక కృషి చేసింది. కేరళలోని వాయనాడ్ నుంచి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ , సీపీఐ అన్నీ రాజా , తిరువనంతపురం నుంచి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ , కాంగ్రెస్ నేత శశిథరూర్ రాజకీయ భవితవ్యం కూడా ఈవీఎంలలో నిక్షిప్తం అయిందని మా ప్రతినిధి నివేదించారు. ఈ విడత ఎన్నికల్లో బెంగళూరు సౌత్ నుంచి బీజేపీకి చెందిన తేజస్వి సూర్య , మధుర నుంచి బిజెపి అభ్యర్థి హేమమాలిని పోటీలో ఉన్నారు. ఇతర ముఖ్య అభ్యర్థుల్లో మీరట్ నుండి అరుణ్ గోవిల్, మాండ్య నుండి కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి , పూర్నియా నుండి పప్పు యాదవ్ ఉన్నారు.

NSD
OVERALL CAMPAIGNING

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దేశ వ్యాప్తంగా తమ అభ్యర్థుల గెలుపుకోసం ఆయా రాజకీయ పార్టీల సీనియర్ నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ లోని మల్డాలో బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోది బహిరంగ సభలో మాట్లాడారు. కాంగ్రెస్ టి.ఎమ్.సిలు బుజ్జగింపు రాజకీయాలు చేస్తాయని నరేంద్రమోది ఆరోపించారు. దేశ భద్రత కోసం ఎన్.డి.ఏ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని ఈ పార్టీలు రద్దు చేస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. భారతాభివృద్ధిలో ఒకప్పుడు పశ్చిమ బెంగాల్ ఛోదక శక్తిగా ఉండేదని అన్నారు. అయితే ఇప్పుడు మొదటిసారిగా టి.ఎమ్.సి ప్రభుత్వం రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసిందని, అభివృద్ధి లేకుండా చేసిందని ఆరోపించారు. బీహార్ Araria లోక్ సభ నియోజకవర్గంలో ప్రధానమంత్రి ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ... ఈ ఎన్నికలు మన దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన ఎన్నికలని అన్నారు. కాగా తృణముల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్న Ghatal, Jhargram లోక్ సభ నియోజకవర్గాలలో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రముఖ ప్రచార కర్తలు తమ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా

ప్రచారం చేస్తున్నారు. బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ Bareilly, Moradabad ల్లో ఎన్నికల ర్యాలీలు, రోడ్ షోలో పాల్గొన్నారు. సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొన్నారు.

ఎన్.ఎస్.డి.

**NADDA KARNATAKA CAMPAIGN**

ప్రధాని నరేంద్ర మో ది గత దశాబ్దంలో దేశంలో మార్పు తీసుకువచ్చారని , కొత్త అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. నిన్న కర్ణాటకలోని బీదర్‌లో జరిగిన బహిరంగ సభలో నడ్డా మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశంలో మార్పు తీసుకువస్తున్నారని అన్నారు. యూరప్, జపాన్, రష్యా వంటి దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలవుతున్న వేళ, భారత్ విజయవంతంగా ముందుకు సాగుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అన్నారు. స్థూల దేశీయోత్పత్తి జీడీపీ ర్యాంకులలో 11వ స్థానంలో ఉన్న భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, దాదాపు 200 ఏళ్లుగా మన దేశాన్ని పాలించిన బలమైన ఆర్థిక శక్తి బ్రిటన్‌ను కూడా మన దేశం అధిగమించిందని జేపీ నడ్డా అన్నారు.

NSD

**GUJARAT CAMPAIGNING**

గుజరాత్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బీజేపీ సీనియర్ నేత , కేంద్ర హోంమంత్రి అమిత్ షా , కాంగ్రెస్ నాయకురాలు ప్రియానక గాంధీ వాద్రా ఈరోజు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేయనున్నారు. మే 7న రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరగనున్నాయి. పోర్‌బందర్ , భరూచ్, పంచమహల్‌లలో బిజెపి అభ్యర్థులకు మద్దతుగా బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా ఈరోజు మూడు మారథాన్ ర్యాలీలలో ప్రసంగించనున్నారు. సాయంత్రం వడోదరలో రోడ్ షో నిర్వహించనున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియానక గాంధీ వాద్రా కూడా దక్షిణ గుజరాత్‌లో తొలిసారిగా ప్రచారం

చేయనున్నారు. ఇవాళ ఆమె వల్సాద్ జిల్లాలోని ధర్మపూర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ నుంచి సీనియర్ కాంగ్రెస్ నేత ముకుంద్ వాస్నిక్ , రాష్ట్ర కాంగ్రెస్ నేత శక్తిసింగ్ గోహిల్ కూడా ఈరోజు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

NSD

5th PHASE NOMINATIONS:

5వ విడత లోక్ సభ ఎన్నికల కోసం నిన్న విడుదల చేసిన ప్రకటనతో నామినేషన్ల దాఖలు పర్వం మొదలైంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలోని 49 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ ఐదవ విడత ఎన్నికలలో ఉత్తరప్రదేశ్ లో 14 స్థానాలు, మహారాష్ట్ర 13 స్థానాలు, పశ్చిమ బెంగాల్ 7 స్థానాలు, ఒడిషా, బీహార్ లలో ఐదు స్థానాలు చొప్పున, జార్ఖండ్ మూడు స్థానాలు , జమ్మూ కాశ్మీర్, లధాక్ లలో ఒక్కొక్క స్థానానికి ఎన్నికలు జరుగుతాయి.

ఎన్.ఎస్.డి

**CHAR DHAM YATRA PREPARATIONS**

చార్ ధామ్ యాత్ర 2024 సన్నాహాలకు సంబంధించి నిన్న ఉత్తరాఖండ్ రాష్ట్ర సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మీడియాతో మాట్లాడుతూ... చార్ ధామ్ యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని , యాత్ర కోసం దాదాపు 16 లక్షల మంది నమోదు చేసుకున్నారని చెప్పారు. తీర్థ యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తీర్థయాత్ర ప్రయాణ మార్గాల్లో విద్యుత్ , తాగునీరు, రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు.

NSD

**BRAZIL FIRE**

బ్రెజిల్‌లో, పోర్టో అలెగ్రే నగరంలో నిరాశ్రయు లకు తాత్కాలిక నివాసంగా ఉపయోగించబడుతున్న, శిధిలమైన హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం 10 మంది మరణించారు. గరోవా ఫ్లోరెస్టా అనే ఈ నిరుపయోగ హోటల్లో కార్మికులు నిన్న 10 మంది

మరణించారని  రియో గ్రాండే దో సుల్ రాష్ట్రానికి చెందిన అగ్నిమాపక విభాగం అధికారులు తెలిపారు.

NSD

**NT. IPL CRICKET RESULT**

గత రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఐపీఎల్ క్రికెట్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతా నిర్దేశించిన 262 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 18.4 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 262 పరుగులు చేసి ఛేధించింది. పంజాబ్ తరఫున జానీ బెయిర్‌స్టో 108 పరుగులతో నాటౌట్‌గా నిలిచా   రు. శశాంక్ సింగ్ 68 పరుగులు చేశారు. అంతకుముందు పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 261 పరుగులు చేసింది.      ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా జానీ బెయిర్‌స్టో ఎంపికయ్యారు.

కాగా, ఈరోజు జరిగే రెండు మ్యాచ్‌ల్లో తొలి మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మధ్యాహ్నం 3.30 గంటలకు ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మధ్య జరుగుతుంది. రెండో మ్యాచ్ లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో   రాజస్థాన్ రాయల్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్   జట్టు మధ్య జరుగుతుంది  .  ఈ  మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతుంది.

NSD

**TELANGANA - MINISTER CENSURED**

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)  ,  పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు   రామారావుపై  అసత్య ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్  పార్టీ ప్రచారకర్త,  మంత్రి కొండా సురేఖను భారత ఎన్నికల సంఘం తీవ్రంగా హెచ్చరించింది. ఈనెల 1వ తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో  బిఆర్ఎస్ పార్టీపై, తారక రామారావుపై మంత్రి సురేఖ "అసత్య ఆరోపణలు చేశారని ఆరోపిస్తూ ఏప్రిల్ 6వ తేదీన BRS ప్రతినిధి కర్నె ప్రభాకర్  సమర్పించిన ఫిర్యాదుపై ECI ఈ హెచ్చరిక జారీచేసింది. ఫోన్‌లు ట్యాప్ చేయడం ద్వారా    తారక రామా రావు  "హీరోయిన్‌ల వంటి చాలా మంది   ని

బ్లాక్‌మెయిల్ చేసినందుకు కొంతమంది అధికారులు ఉద్యోగాలు కోల్పోయి జైలు పాలు అయ్యే పరిస్థితి వచ్చిందని" సురేఖ ఆరోపించినట్లు ఆ పిర్యాధులో కర్నే ప్రభాకర్ పేర్కొన్నారు.

NSD
**GAURAV TSP-I 26.04.2024**
**NEW EC - LOK SABHA POLL**

The voter turnout of 60.96 per cent was recorded in the second phase of Lok Sabha Election till 7:00 PM. In this phase, 88 Lok Sabha seats went to polls. Polling remained largely peaceful with voters from various walks of life participating enthusiastically despite the heat wave in a dazzling display of civic responsibility and pride. The voters from across 13 States and Union Territories participated enthusiastically to cast their vote at their polling station. The voting took place on twenty seats of Kerala, 14 seats of Karnataka, 13 seats of Rajasthan, eight seats each of Uttar Pradesh and Maharashtra, six seats of Madhya Pradesh, five seats each in Assam and Bihar, three seats each of West Bengal and Chhattisgarh and one seat each in Manipur, Tripura and Jammu and Kashmir. The polling for the Betul Parliamentary Constituency of Madhya Pradesh, which was scheduled in the second phase will now be held in the third phase due to the demise of the BSP candidate.

The Election Commission said that stringent security measures were implemented to maintain law and order, creating a conducive environment for voters to cast their vote without fear or intimidation. The webcasting was done in over one lakh Polling Stations. The Commision said, 102 villages in Bastar division of Chattisgarh witnessed polling in Lok Sabha for the first time. It made special efforts to facilitate voting amongst the Particularly Vulnerable Tribal Group, elderly, young and first-time voters, women, and transgenders.

Our correspondent reports that some of the prominent candidates whose political fate was sealed in the EVMs today are Congress leader Rahul Gandhi from Wayanad in Kerala, CPI's Annie Raja, who also contested from Wayanad, Union Minister Rajeev Chandrasekhar from Thiruvananthapuram, Congress leader Shashi Tharoor also from Thiruvananthapuram, Tejasvi Surya of BJP from Bengaluru South, Hema Malini of BJP from Mathura. Other key candidates included BJP's Arun Govil from Meerut, ex-Karnataka CM HD Kumaraswamy from Mandya and Pappu Yadav from Purnea.

**<><><>DURGESH/DIPENDRA/2140 HRS**

**OVERALL CAMPAIGNING**: Campaigning for the remaining phases of

general elections has gained momentum with senior leaders of major political parties crisscrossing the country to garner votes in support of their candidates. Prime Minister and Senior BJP leader Narendra Modi today addressed a public rally at Malda in West Bengal. He said, appeasement is the common thing between TMC and Congress, for which they can do anything and everything. He alleged that these parties want to revoke each and every decision taken by the NDA government for the safety of the country. Mr Modi said, there was a time when West Bengal was the driver of India's development. But first the Left, and then TMC rule, sabotaged the greatness of this state and even stopped development. Addressing a public meeting in Araria parliamentary constituency in Bihar, Prime Minister Modi said this election is to make India strategically and economically developed. He alleged that RJD and Congress alliance in Bihar neither cares about the constitution of India, nor about democracy. He said, these parties did not let people exercise their right to vote for decades and booth capturing was common trend during their rules. Trinamool Congress President and West Bengal Chief Minister Mamata Banerjee will participate in two public meetings at Ghatal and Jhargram parliamentary constituencies today. In Uttar Pradesh, star campaigners of various political parties will hold election rallies and road shows across the state today. Prime Minister Narendra Modi will lead a road show in Bareilly district, while senior BJP leader and Chief Minister Yogi Adityanath will also be campaigning in Bareilly and Moradabad. On the other hand Samajwadi Party Chief Akhilesh Yadav will address a rally in Etah district. BSP leader Aakash Anand will addressing the gatherings in Ambedkar Nagar and Kaushambi LokSabha constituencies.

**SKS TSP-I 26.04.2024**

**NADDA KARNATAKA CAMPAIGN**

Bharatiya Janata Party national president JP Nadda gave credit to Prime Minister Narendra Modi for making India one of the world's largest economies and said that he has brought a change in the country and has been moving ahead with new development plans during the past decade.

The BJP chief also said that while the economies of countries such as Europe, Japan, and Russia are faltering, India is moving forward like a bright star. While addressing a public rally in Karnataka's Bidar today, Nadda said, 10 years ago people used to say that there would be no

change in the country, all the politicians would run the country like this and that all the leaders are alike, none interested in bringing a change in the country. However, in the present day, Prime Minister Modiji has transformed the country in the past decade and has been taking the country towards development, he said.

The BJP chief further said, while the economies of US, Europe, Russia, Japan and Australia are faltering, the IMF and NITI Aayog of India or Morgan Stanley of the world have said that if there is any shining star or a bright spot, then it is India. JP Nadda said that India which ranked 11th in the GDP rankings is presently the 5th largest economy in the world, adding that the country has surpassed even Britain, an economic power that ruled the country for almost 200 years. He told voters that the ongoing elections are the elections to resolve to make India a developed
country in the future.

<>**NET/0017 HRS**

**SKS::ABHISHEK TSP-I 26.04.2024**

**GUJARAT CAMPAIGNING**

In Gujarat, political campaigning has picked up momentum. Senior BJP leader and Union Home Minister Amit Shah and Congress leader Priyanaka Gandhi Vadra will campaign in favour of their party's candidates today. The entire state will go for polls on 7 th of May. A report from our correspondent

**V/C- APARNA KHUNT**

***Senior BJP leader Amit Shah will address three marathon rallies in favour of BJP candidates at Porbandar, Bharuch and Panchmahal today. In the evening, Mr. Shah will hold a road show in Vadodara. On the other hand, Congress General Secretary Priyanaka Gandhi Vadra will also campaign for the first time in South Gujarat. She will address the election rally at Dharmpur in Valsad district today. From Congress, Senior Congress leader Mukund Wasnik, and state Congress leader Shaktisinh Gohil will also participate in election campaigning Congress today.***

***<><><>***__**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0515 HRS**__

**SKS TSP-I**

**26.04.2024**

**CHAR DHAM YATRA PREPARATIONS**

Uttarakhand Chief Minister Pushkar Singh Dhami has said that all the preparations have been done for Char Dham Yatra and around 16 lakh people have registered for the Yatra. Talking to the media he said, all the preparations have been done for the yatra. Wherever there was a need for

improvement, roads, transport system, parking, hotels, dhabas, restaurants and police traffic system all has been discussed. He also said that, till now around 16 lakh people have registered for the Yatra. The Chief Minister during a meeting held in the Secretariat today regarding the preparations for Char Dham Yatra 2024, has directed the officials to ensure proper arrangements of electricity, drinking water and roads on the travel routes during the Yatra. The Char Dham Yatra, or pilgrimage, is a tour of four holy sites: Yamunotri, Gangotri, Kedarnath and Badrinath.

<> **NET/0026 HRS**

**SKS TSP-II 26.04.2024**

**NT. IPL CRICKET RESULT**

In IPL Cricket, Punjab Kings defeated Kolkata Knight Riders by 8 wickets at the Eden Gardens in Kolkata tonight. Chasing a target of 262 runs set by Kolkata, Punjab made 262 for 2 in 18.4 overs. For Punjab, Jonny Bairstow was the top scorer who remained unbeaten with 108 runs. Shashank Singh made 68 runs.

Earlier, Punjab won the toss and opted to bowl. Kolkata made 261 for 6 in the stipulated 20 overs. Philip Salt was the top scorer for Kolkata with 75 runs followed by Sunil Narine who made 71 runs. For Punjab, Arshdeep Singh scalped 2 wickets. Jonny Bairstow was declared Player of the match.

In the first match tomorrow, Delhi Capitals will take on Mumbai Indians at the Arun Jaitley Stadium in Delhi at 3.30 PM. While in the second match, Lucknow Super Giants will lock horns with the table toppers, Rajasthan Royals at the Ekana Cricket Stadium in Lucknow. The match is scheduled to begin at 7.30 PM.

<>**NET/CB/2336 HRS**

**SKS TSP-II 26.04.2024**

**BRAZIL FIRE**

In Brazil, at least 10 people were killed in a fire that broke out at a defunct hotel being used as a makeshift homeless shelter in the Porto Alegre city. The officials of the fire department for Rio Grande do Sul state said, emergency workers today confirmed 10 victims at the Garoa Floresta, which was functioning without proper authorisation. The fire erupted at around 2 am (local time). It took firefighters around three hours to contain the fire. In the statement, the fire department said, forensic experts are at the scene to identify the victims and investigate the cause of the fire. In a social media post, Porto Alegre Mayor Sebastiao Melo stated that multiple injured people were rescued and rushed to the hospital. However, he did

not reveal the number of people who were taken to the hospital. Local media reports claimed that 11 people were injured due to the fire incident, some in serious condition.

<>**NET/0034 HRS**

**SB:ANJALI FSP-I 27.04.2024**

**TELANGANA - MINISTER CENSURED**

The Election Commission of India has strongly censured Congress star campaigner and Telangana Minister Konda Surekha for making unverified allegations against the Bharat Rashtra Samithi (BRS) and its Working president K T Rama Rao. The ECI in its order, said it had received a complaint from BRS spokesperson Karne Prabhakar on the 6th of April alleging that Surekha had made "unverified and unsubstantiated allegations" against the party and Mr Rao at a press conference on the 1st of April. The EC then sought the Telangana chief electoral officer for a report, which it received on the 16th of April. The report said Surekha alleged that Rao had "blackmailed many persons like heroines and brought some of the officers to a situation of losing their jobs and facing imprisonment" by tapping phones. The Commission said Surekha had violated the Model Code of Conduct and its advisory to parties on the 1st of March to avoid making unverified allegations during campaigning. It said that Surekha was not only a star campaigner, but also a Minister and had the additional responsibility of choosing her words carefully while making any claim or allegations against any political party or the leader. The Commission further said the unverified allegations made by her pose a risk of maligning the image of the Opposition party or leader and disturbing the level-playing field amid the ongoing election process in the State. The Commission strongly censured and warned the leader to remain careful in her public utterances during the period of the Model Code of Conduct.

**<><>M.SLAKSHMI/HYDERABAD/MAIL/0635 HRS**